

ఆందోళన చేస్తున్న విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు

మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం జీటీఎస్ కాలనీలోని బంజారాహిల్స్ డివిజన్ డీఈ కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ కోశాధికారి అమృతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా టీఎస్ ఎస్పీడీసీఎల్ పరిధిలో మీటర్ రీడింగ్ తీస్తున్నామని, గృహజ్యోతిలో భాగంగా తమకు పనిభారం పెరుగుతుందన్నారు. తమకు 30 రోజుల పని దినాలు కల్పించి ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, భాస్కర్, సూరి, సాయి, రమేష్, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవకు అవకాశం ఇవ్వండి

బంజారాహిల్స్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): సమాజసేవ చేసేందుకు తనలాంటి వారికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నేత, సీఏ వేణుగోపాలస్వామి కోరారు. మంగళవారం ఆయన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లోకి రాక ముందే తన ట్రస్టు ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేసినట్టు తెలిపారు.



ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న వేణుగోపాలస్వామి

గ్యాస్ లీకై ఒకరికి గాయాలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గ్యాస్ లీకై మంటలు అంటుకోవడంతో ఒకరికి గాయాలయ్యాయి. కృష్ణానగర్‌లో నివాసముండే వల్లభనేని రాజేష్ డ్రైవర్. ఈనెల 5న ఇంటికి తాళం పెట్టి విధులకు వెళ్లాడు. ఆ సమయంలో గ్యాస్ ఆఫ్ చేయడం మరిచిపోయాడు. తిరిగి సాయంత్రం ఇంటికొచ్చి స్టౌ వెలిగించగా మంటలు అంటుకోవడంతో రాజేష్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. మంటల దాటికి అతను ఉంటున్న ఇళ్లు ధ్వంసం అయింది. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఉచిత పీడియాట్రిక్ కార్డియాలజీ వైద్యశిబిరం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): పుట్టుకతో వచ్చే గుండె లోపాలపై అవగాహన కల్పించేందుకు బంజారాహిల్స్ రోడ్ నెం.1లోని కేర్ ఆస్పత్రిలో ఈనెల 7 నుంచి 14వ తేదీ వరకూ ఉచిత పీడియాట్రిక్ కార్డియాక్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. పిల్లల్లో శ్వాస సరిగ్గా అందకపోవడం, వేగంగా శ్వాస తీసుకోవడం, ఎదుగుదల సరిగ్గా లేకపోవడం, బరువు పెరగకపోవడం, పెదవులు పాలిపోయినట్లు కనిపించడం వంటి లక్షణాలు ఉంటే పీడియాట్రిక్ కార్డియాలజిస్టును సంప్రదించాలన్నారు. వివరాల కోసం 9491959909, 9440033337లో సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ రెడ్డి సంఘం నేతలు

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేయాలని రెడ్డి సంఘం తెలంగాణ గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నెం.12లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో రెడ్లు అనే రంగాల్లో తీవ్ర వివక్షకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు పేద రెడ్డి విద్యార్థులకు విదేశీ విద్యను అందించేందుకు కృషి చేస్తామని, రెడ్డిభవన్ నిర్మిస్తామని చెప్పి వాటి ఊసే ఎత్తలేదని విమర్శించారు. రెడ్లలో ఉన్న పేదవారిని ఆదుకోవాలనేదే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల సంజీవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల హరినాథ్‌రెడ్డి, సుమతిరెడ్డి, వసంతరెడ్డి, శ్రీపతిరెడ్డి, శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్క్‌లోని పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ టి.మహేశ్వరి, అధికారులు

ద్వారకాదాస్ పార్క్‌లో ఓపెన్‌జిమ్ పనుల పరిశీలన

బేగంపేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బేగంపేట డి విజన్‌లోని ద్వారకాదాస్ పా ర్క్‌లో సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టి న ఓపెన్‌జిమ్, గ్రీనరి, ప్రహరి పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ టి.మహేశ్వరి మంగళవారం పరిశీలించారు. పనులను త్వరతగతిన పూర్తి చేసి పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో టి.శ్రీహరి, నరేష్ పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న పీఎస్టీ కృష్ణశర్మ తదితరులు

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలున్నా ఆఫీసుకు రానవసరం లేదని, వాటిని సందేశం ద్వారా తెలియజేసినా వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని పంజాగుట్ట పెన్షన్ చెల్లింపు అధికారి శివకుమార్ అన్నారు. మంగళవారం రాజీవ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవాన్ని రాజీవ్‌నగర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పీఎస్టీ కృష్ణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంటయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసింగ్, సభ్యులు ఈశ్వరయ్య, భుజంగరావు, బద్రుద్దీన్, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ప్రహరీని ఢీకొని యువకుడి మృతి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడిపి అదుపు తప్పి శ్మశానవాటిక ప్రహరీని ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. షేక్‌పేట గుల్షన్‌కాలనీకి చెందిన మహ్మద్‌అర్షద్ వ్యాపారి. ఈనెల 5వ తేదీన తన ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. వేగంగా ఉన్న వాహనం సెవెన్‌ట్యూంబ్స్ శ్మశానవాటిక వద్ద బైక్ అదుపు తప్పింది. అక్కడే ఉన్న ప్రహరీని బలంగా ఢీకొట్టడంతో అర్షద్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న స్నేహితులు అతడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. హెల్మెట్ ధరించి ఉంటే అర్షద్ బ్రతికేవాడని పోలీసులు చెబుతున్నారు. ఫిలింనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అర్షద్ (ఫైల్)

కంపుకొడుతున్న వీధులు

● డ్రైనేజీ లీకేజీలతో సతమతం ● ఇందిరానగర్‌కాలనీలో అవస్థలు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో విఫలమవుతున్నారు. ఖైరతాబాద్ ఇందిరానగర్‌కాలనీలో దాదాపు పదేళ్లుగా డ్రైనేజీ సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నాయకులకు డ్రైనేజీ లీకేజీ సమస్యపై స్పందించాలని కోరగా ఎన్నికల అనంతరం తప్పకుండా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కానీ నేటికీ లీకేజీల సమస్యను ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. కాలనీలోని పలు బ్లాక్‌లలో సమస్య తీవ్రంగా ఉంది.

రోగాల బారిన పడుతున్న స్థానికులు

ఇందిరానగర్‌కాలనీలోని పలు బ్లాకుల్లో రోజూ డ్రైనేజీలు పొంగుతుండడంతో మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. ఆయా రోడ్లపై కనీసం నడవడానికి కూడా వీలు లేనంతగా మురుగు పారుతున్నది. మురుగు నుంచి వెలువడుతున్న దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికే ఈ కాలనీలో చాలా మంది జ్వరం, వాంతులు, విరేచనాలు తదితర సమస్యలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. బ్లాక్ నెంబరు 3, 4ల మధ్య యేడాదంతా మురుగునీరు పారుతూనే ఉంటున్నదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీ పైప్‌లైన్ మార్చాలని జలమండలి అధికారులు, సిబ్బంది చెప్తున్నా అమలు చేయడంలో విఫలమవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇందిరానగర్‌కాలనీలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.



ఇందిరానవగర్ కాలనీలో ప్రవహిస్తున్న మురుగు

జ్వరాల బారిన పిల్లలు



దాదాపు 10 సంవత్సరాల నుంచి డ్రైనేజీ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాం. అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకోవడం లేదు. రోజూ మురుగునీళ్లతో సహవాసం చేయాల్సి వస్తోంది. వీధుల్లో తీవ్రంగా వస్తున్న దుర్వాసన వల్ల చాలా మంది జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలి.

\- అరవింద్ యాదవ్, స్థానికుడు

క్లీన్ చేసినా, రెండు రోజుల్లో సమస్య



ఎప్పుడు డ్రైనేజీలు పొంగి మురుగు రోడ్లపై పారుతూనే ఉంది. వీధుల గుండా రాకపోకలు సాగించేవారే మాపై సానుభూతి చూపిస్తున్నారు. జలమండలికి ఫిర్యాదు చేస్తే అప్పుడప్పుడు వచ్చి క్లీన్ చేస్తున్నారు. కానీ రెండు రోజుల్లోనే మళ్లీ సమస్య మొదలవుతుంది.

\- ముమ్‌తాజ్ బేగం, ఇందిరానగర్ కాలనీ



సుమన్ చిత్రపటానికి చెప్పులు వేసి నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

అమీర్‌పేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ సభ్యురాలు, సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ ఆదేశాల మేరకు కాంగ్రెస్ డివిజన్ నాయకులు సత్యం టాకీస్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మకు చెప్పుల దండలు వేసి నిరసన తెలిపారు. అనంతరం బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్ ఎస్ రావు, షాబాద్ దీపక్, దుర్గా ప్రసాద్, రాజేష్, ప్రతాప్ సింగ్, రజని కాంత్ తదితరులు పాల్గొన్నారు.

● రసూల్‌పుర చౌరస్తాలో..

బేగంపేట: బాల్క సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు మంగళవారం సాయంత్రం బేగంపేట డివిజన్ రసూల్‌పుర చౌరస్తాలో దహనం చేశారు. హనిఫ్‌ఖాన్, అల్తమస్, ఫయాజ్‌ఖాన్‌తో పాటు పలువురు బాల్కసుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు.



సుమన్ ఫొటోను చెప్పులతో కొడుతున్న కాంగ్రెస్ నేతలు

శిశువిహార్ ఆయాలపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలోని శిశువిహార్‌లో పని చేస్తున్న ఆయాలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని శిశు విహార్ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఇటీవల ఇద్దరు చిన్నారులు కొట్లాడుకొని గాయాలపాలైతే డ్యూటీలో ఉన్న ఇద్దరు ఆయాలను విధుల నుంచి తొలగించి, వారిపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి సుజాతను శిశువిహార్ అధికారులు మంగళవారం ఆఫీసు లోపలకు వెళ్లకుండా అడ్డుకొని, డ్యూటీ నుంచి తొలగిస్తామని బెదిరించారన్నారు. అధికారుల బెదిరింపులకు నిరసనగా ఆయాలు విధులు బహిష్కరించి కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట నిరసన తెలిపారు. అనాథ చిన్నారుల బాగోగులు చూసుకుంటూ ఆయాలు సేవలు చేస్తున్నారని, అలాంటి వారిపై కక్ష సాధింపు చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని శిశు విహార్ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శిశు విహార్ ఆయాలు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ప్రజా సంఘాల నాయకుడు సాయి శేషగిరిరావు, పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఆయాలతో మాట్లాడుతున్న ఈశ్వర్‌రావు



ఆసుపత్రికి అల్ట్రాసౌండ్ డాపులర్స్ అందజేస్తున్న బీఎస్ఎస్ ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి

ప్రభుత్వ ఆస్పత్రికి అల్ట్రాసౌండ్ డాప్లర్ అందజేత

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యాల కల్పనకు అందరూ కృషి చేయాలని ప్రముఖ సంఘసంస్కర్త కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీరామ్‌నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి గర్భిణులకు ఉపయోగపడే రెండు అల్ట్రాసౌండ్ డాప్లర్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బీఎస్ఎస్ ప్రసాద్ సహకారంతో వీటిని అందజేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యూసీరెడ్డి, విద్యుత్ సౌదా ఉద్యోగులు, నాయకులు సుశీల్‌కుమార్, సుబ్రహ్మణ్యం రాజు మనీ, వీరేందర్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డేలో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తదితరులు

నిమ్స్‌లో మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఫ్రెషర్స్ డే

సనత్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మాజీ నిమ్స్ డైరెక్టర్ కీర్తిశేషులు డాక్టర్ కాకర్ల సుబ్బారావు 20 ఏళ్ల క్రితం నిమ్స్‌లో మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సును ప్రారంభించారని, ఇది దినదినాభివృద్ధి చెంది వేలాది మందికి దారి చూపిందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. నిమ్స్‌లో మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో డాక్టర్ బీరప్ప మాట్లాడారు. కోర్సు పూర్తి చేసుకున్న 350 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో ఉన్నతస్థాయిలో పని చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ మార్త రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ప్రతిభతో కోర్సు పూర్తి చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, వైద్యులు లక్ష్మీభాస్కర్‌తో పాటు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

అవిశ్వాసంలో రోజుకో మలుపు

● రెండుగా చీలిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు
● క్యాంపుల పేరుతో జల్సాలు..
● కార్పొరేటర్లపై ఫైర్ అవుతున్న జనాలు

జవహర్‌నగర్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాస బలపరీక్షకు సమయం దగ్గర పడుతుండడంతో వేగంగా రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. క్యాంపులోకి వెళ్లిన కార్పొరేటర్లు కాసుల కోసం బేరసారాలు ఆడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ కార్పొరేటర్లు రెండుగా చీలడంతో రాజకీయం రంజుగా మారింది.

మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ కార్పొరేషన్ మేయర్‌పై ఈనెల 19న అవిశ్వాస బలపరీక్షకు ముహూర్తం ఫిక్స్ అయింది. అవిశ్వాస ప్రక్రియకు న్యాయస్థానం స్టే వస్తుందన్న ఆశలు సన్నగిల్లడంతో మేయర్ వర్గీయులు సందిగ్ధంలో పడ్డారు.

● గోవాలో మేయర్ వర్గీయులు?

తనకు అనుకూలంగా ఉన్న కార్పొరేటర్‌లతో మేయర్ వర్గం గోవాలో క్యాంపునకు తరలారంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. దానికి అనుగుణంగానే పబ్బుల్లో, బార్‌లలో జల్సాలు చేస్తున్న కార్పొరేటర్ల ఫొటోలు సామాజికమాధ్యమంలో కనిపించడంతో జవహర్‌నగర్ వాసులతోపాటు పలువురు రాజకీయ విశ్లేషకులు వారిపై దుమ్మెత్తిపోస్తున్నారు. మరోవైపు అవిశ్వాస పరీక్షకు తెరలేపిన 18మంది కార్పొరేటర్లు గతనెల 21న క్యాంపు పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో జల్సాలు చేస్తుండడంపై కూడా స్థానికులు మండిపడుతున్నారు. తెలుగుయువత జిల్లా నాయకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ మేయర్, డిప్యూటీమేయర్ వర్గాలుగా విడిపోయి కార్పొరేటర్లు జవహర్‌నగర్ వాసులు సమస్యలను గాలికి వదిలేసారని బహటంగానే విమర్శలు గుప్పించారు.



జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

● జంప్ జిలానీలతో తలలు పట్టుకుంటున్న ఇరువర్గాలు

తమకు 18 మంది ఉన్నారని ధీమాగా చెబుతున్న డిప్యూటీమేయర్ వర్గంలోనూ ఒక్కరు చేజారినా ఇన్ని రోజుల పడిన కష్టం వృథా అవుతుంది. అందుకే క్యాంపులో ఉన్న ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. మరోవైపు మేయర్ వర్గానికి చెందిన కార్పొరేటర్ గండి రాంచందర్‌ను కిడ్నాప్ చేశారంటూ ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. కానీ, చివరి క్షణంలో సమ్మతి, అసమ్మతి వర్గాలకు దూరంగా ఉన్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇదే సరైన అవకాశం అంటూ కార్పొరేటర్లు గోడ దూకేందుకు పెద్దమొత్తంలో ఆశిస్తున్నారు. ఒకవర్గం నుంచి మరో వర్గానికి రావాలంటే పెద్ద మొత్తంలో ఆశలు చూపిస్తుండటంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

గెలుపు తమదే అంటున్న ఇరువర్గాలు

అవిశ్వాసం వీగిపోతుందని తమకు వచ్చిన భయమేమీ లేదని మేయర్ కావ్య ధీమాగా ఉన్నారు. మరోవైపు బలపరీక్షకు సరిపడా కార్పొరేటర్లు తమ వద్ద ఉన్నారని, కచ్చితంగా అవిశ్వాసం నెగ్గి తీరుతామని డిప్యూటీ మేయర్ వర్గీయులు ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక్క కార్పొరేటర్ నీహారికగౌడ్ ప్రస్తుతానికి మౌనంగా ఉన్నారు. పరిస్థితులను బట్టి చక్రం తిప్పే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఏదిఏమైన అవిశ్వాసం నెగ్గుతుందా లేక వీగుతుందా అనేది తేలాలంటే 19వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

8, 9న జాతీయ మేధో వైకల్యం ఉన్న వ్యక్తుల వృత్తి నైపుణ్యాల ప్రదర్శన

బోయినపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8, 9 తేదీలలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబిలిటీస్(ఎన్‌ఐఈపీఐడీ) ప్రాంగణంలో ఎన్‌ఐఈపీఐడీ 29వ జాతీయ ప్రత్యేక ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహిస్తోందని సంస్థ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ స్పెషల్ ఎంప్లాయీస్ మీట్ మేధోపరమైన వైకల్యం ఉన్న వ్యక్తుల వృత్తి నైపుణ్యాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనను రెండురోజులపాటు సికింద్రాబాద్ బోయినపల్లిలోని మనోవికాస్‌నగర్‌లో గల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబిలిటీస్ ఎన్‌ఐఎంహెచ్ సంస్థలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన దయానందనగర్ రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. నిజామాబాద్ సారంగపూర్ ప్రాంతానికి చెందిన హన్మంతు (38) మంగళవారం దయానంద్‌నగర్ రైల్వేస్టేషన్ వద్ద రైలు రాకను గమనించకుండా రైలు పట్టాలు దాటి ప్లాట్‌ఫాం ఎక్కుతున్నాడు. ప్రమాదశాత్తు రైలు ఢీకొనడంతో బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వేపోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

తిరుమలగిరిలో హాష్ ఆయిల్ పట్టివేత

తిరుమలగిరి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఒడిశాలో గంజాయి సాగు చేసి దాని నుంచి హాష్ ఆయిల్ తయారు చేసి నగరంలో విక్రయించడానికి యత్నించిన ముగ్గురిని తిరుమలగిరి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా బోడ్‌పోడ్ చిత్రకొండ గ్రామానికి చెందిన బాలరాజు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు తన వ్యవసాయ భూమిలో గంజాయి సాగు చేశాడు. దాని నుంచి హాష్ ఆయిల్ తయారు చేసి ఇంట్లో నిల్వ చేశాడు. దానిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు స్నేహితులైన సుఖ్‌దేవ్, రాంబాబులను నియమించుకున్నాడు. కిలో బరువుతో హాష్ ఆయిల్ ప్యాకెట్లను తయారు చేయించాడు. ముగ్గురూ కలిసి బైక్‌పై హైదరాబాద్‌కు బయలుదేరారు. భద్రాచలం, ఖమ్మం, సూర్యాపేట మీదుగా నగర శివారుకు చేరుకున్నారు. అల్వాల్ నుంచి తిరుమలగిరి ఓఆర్ఆర్ వైపు వస్తూ పెట్రోలింగ్ చేస్తున్న తిరుమలగిరి పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి మూడు కిలోల హాష్ ఆయిల్, బైక్, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.



పోలీసుల అదుపులో నిందితులు

గంజాయి విక్రయిస్తున్న బీటెక్ విద్యార్థి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న బీటెక్ విద్యార్థిని జూబ్లీహిల్స్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన సాంబశివరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫుడ్‌ప్రాసెసింగ్‌లో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. కొద్దికాలంగా గంజాయికి అలవాటుపడ్డాడు. వ్యసనానికి డబ్బు కోసం గంజాయి విక్రయాలు మొదలుపెట్టారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 5లో మెట్రోస్టేషన్ వద్ద గంజాయి అమ్ముతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు అతడి నుంచి 150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొన్నారు.



● డైరీ ఆవిష్కరణ

విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ-2024 డైరీని దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫారూఖీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్లు కొరడాల, వి.పరమేష్, పి.అనిల్, వి.శ్రీకాంత్, కొండారెడ్డి, బి.శ్రీనివాస్, మల్లికార్జున్, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

\- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

నాలాపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డివిజన్‌లోని గాయత్రినగర్‌లో 1.5 కోట్ల రూపాయలతో నాలా రీ మోడలింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అక్రమ నిర్మాణాల కారణంగా పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆయన నాలాపై అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, అధికారులు డీసీ జగన్, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, ఈఈ ఇందిర, డీఈ మోహన్ డీజీఎం వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

సనత్‌నగర్: సనత్‌నగర్ బీకేగూడలోని సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆవరణలో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం ప్రారంభించారు. కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి, మాణిక్‌రావుపాటిల్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

చిట్టీల పేరుతో రూ.2 కోట్ల మోసం

సమతామూర్తి చిట్‌ఫండ్‌పై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): చిట్టీల పేరుతో సామాన్య ప్రజలకు శఠగోపం పెట్టిన సమతామూర్తి చిట్‌ఫండ్‌పై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఏల్పుల శ్రీనివాస్, ఏల్పుల రాకేష్‌వర్మ, గణేశ్ కలిసి మాదాపూర్‌లో సమతామూర్తి చిట్‌ఫండ్ వ్యాపారం మొదలు పెట్టారు. లక్ష, రెండు, ఐదు లక్షల నుంచి కోటి రూపాయల వరకు చిట్టీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. చాలా మంది చిట్‌ఫండ్‌లో చేరారు. అయితే చిట్టీలు ఎత్తినా, చిట్టీల గడువు ముగిసినా కస్టమర్లకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసేవారు. దీంతో కొంతమంది బాధితులు గతంలో మాదాపూర్ పోలీసులను ఆశ్రయించారు. చిట్‌ఫండ్ కంపెనీ నిర్వాహకులు చెల్లింపులు మొదలు పెడతామని పోలీసులకు తెలిపారు. ఇది జరిగి నెల రోజులు గడుస్తున్నా నిర్వాహకుల నుంచి బాధితులకు డబ్బు అందలేదు. దీంతో వారంతా కలిసి సైబరాబాద్ సీపీని కలిశారు. సీపీ ఆదేశాల మేరకు మాదాపూర్ పోలీసులు చిట్‌ఫండ్ నిర్వాహకులపై ఐపీసీ 420, 406, ఫైనాన్షియల్ యాక్ట్ 5 కింద పలు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిర్వాహకులైన ఏల్పుల శ్రీనివాస్, రాకేష్‌లను అరెస్టు చేశారు. గణేశ్ పరారీలో ఉన్నాడు. నిందితులు సుమారు రెండు కోట్ల రూపాయల మేర మోసాలకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు.



సమతామూర్తి చిట్‌ఫండ్ కార్యాలయం

సుమన్ డౌన్‌డౌన్

సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఖబడ్దార్ : కాంగ్రెస్ నేత యాదగిరి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బాల్క సుమన్ డౌన్ డౌన్.. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఖబడ్దార్ అని సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.యాదగిరి అన్నారు. సుమన్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం అడ్డగుట్ట చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నేతలు దహనం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేసి అసభ్యకరంగా ప్రవర్తించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని యాదగిరి పోలీస్‌లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓడిపోయిన బాల్క సుమన్ సీఎం రేవంత్‌పై అనుచిత వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇక కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బాల్క సుమన్ ఖబడ్దార్.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాశ్, రామలీల, సుచరిత, యాదగిరి, లలిత, ఇ.యాదగిరి, సునీత, అరుణ, వెంకటలక్ష్మి, వీరమ్మ, లక్ష్మి, అలివేలు, పద్మ, ఉమ, స్వరూప పాల్గొన్నారు.


అడ్డగుట్ట చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మారేడుపల్లి పోలీసులకు ఫిర్యాదు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, చెప్పు చూపించి అవమాన పరిచిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ న్యాయవాదుల జేఏసీ నేత, హైకోర్టు న్యాయవాది జగన్‌మోహన్, అధ్యక్షుడు నాగులూరి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం మారేడుపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌కు ఫిర్యాదుపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై దూషించడం, చెప్పు చూపించి అవమానపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే బాల్క సుమన్‌పై 506, 508 సెక్షన్‌లపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ న్యాయవాదులు వాణిరెడ్డి, రాంచందర్, సంతోష, సంపత్‌లు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై మారేడుపల్లి సీఐ శ్రీనివాస్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న న్యాయవాదుల జేఏసీ ప్రతినిధులు

బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ

తిరుమలగిరి ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీశారని కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డీబీ దేవేందర్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో పికెట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పులదండ వేసి, చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని అన్నారు.


బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేస్తున్న కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): దివంగత నేత జి.సాయన్న మాదిరిగానే ఆయన కుమార్తె, ఎమ్మెల్యే లాస్య నందిత సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి పాటు పడుతున్నారని బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్.శ్రీనివాస్ అన్నారు. రెండో వార్డు అన్నానగర్‌లో మంగళవారం బోర్‌వెల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు లాస్య నందిత ఆదేశాలకు అనుగుణంగా బోర్‌వెల్ పనులు ప్రారంభించినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, శ్యాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బోర్‌వెల్ పనులను పరిశీలిస్తున్న బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్.శ్రీనివాస్


మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్యను కలిసి సంఘీభావం తెలుపుతున్న దళిత మేధావుల, మాదిగ ఫోరం నాయకులు

మాజీ డిప్యూటీ సీఎంకు సంఘీభావం

తార్నాక, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అవమానాలకు గురై ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్యను దళిత మేధావుల సంఘం, మాదిగ ఇంటలేక్చువల్ ఫోరం, విద్యార్థి నాయకులు మంగళవారం ఆయన నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు. మాదిగ జాతి శ్రేయస్సు కోసం, హక్కుల కోసం పోరాడుతున్న తమకు బాసటగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో డా.ఆరేపల్లి రాజేందర్, మేడి రమణ, కొత్తపల్లి తిరుపతి, జాన్ దర్శనం, ప్రవీణ్, ములుగు రాజు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ పరిషత్‌కు రూ.100 కోట్లు కేటాయించాలి

తార్నాక, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ పరిషత్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయె బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించి, పేద బ్రాహ్మణులను ఆదుకోవాలని తెలంగాణ బీజేపీ ధార్మిక పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్‌కు తగినన్ని నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.

చిలకలగూడ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా రమేష్‌గౌడ్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ పోలీస్‌స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.రమేష్‌గౌడ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2004 బ్యాచ్‌కు చెందిన ఆయన సౌత్‌జోన్‌లోను, స్పెషల్‌బ్రాంచ్‌తోపాటు పలుపోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై చిలకలగూడకు వచ్చారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు తనవంతు కృషిచేస్తానని, ముఖ్యకూడళ్లలో సీసీకెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలు, అపార్ట్‌మెంట్‌వాసులు, బస్తీల్లో సమావేశాలు నిర్వహించి నేరాలు జరగకుండా అవగాహన కల్పిస్తామని తెలిపారు.


రమేష్‌గౌడ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్

బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ విజయ్



తిరుమలగిరి ఫిబ్రవరీ 6 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ సుంకర విజయ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఇన్‌స్పెక్టర్ శేఖర్ టాస్క్ ఫోర్స్‌కు బదిలీపై వెళ్లారు. బోరబండ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఇన్‌స్పెక్టర్ సుంకర విజయ్ తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై ఒచ్చారు. ఈ సందర్భంగా 'ఆంధ్యజ్యోతి'లో మాట్లాడుతూ నేరాల అదుపునకు తనవంతు గట్టిగా కృషి చేస్తానని అన్నారు.


అడ్డగుట్టలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నేతలు

ట్రాఫిక్ పోలీసులు వేధింపులు ఆపాలి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాపితంగా నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి మహేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం అడ్డగుట్ట ఆటోస్టాండ్ చౌరస్తాలో కార్మికుల దగ్గర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రోడ్‌సేఫ్టీ బిల్లును తీసుకొచ్చి కార్మికులను అనేక రకాల బాధలకు గురిచేయాలని చూస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్ల డిమాండ్లను పరిష్కరించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కైలాష్, రాజు, భీమ్, ఎల్లయ్య, శ్యామ్, ఇబ్రహీం, సలీం, చిన్న, వెంకటేష్, సురేందర్, శేఖర్ పాల్గొన్నారు.

ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

బౌద్ధనగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్‌కు చెందిన ఎ.సుమన్‌కుమార్(48) ఈనెల 4వ తేదీ రాత్రి ఇంట్లో పడుకున్నాడు. ఉదయం నిద్రలేచి చూసేసరికి భార్య కంచన్‌కు భర్త సుమన్‌కుమార్ కనిపించలేదు. 9 గంటలైనా రాకపోయేసరికి భర్తకు ఫోన్‌చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఆయన కోసం పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంటి విషయంలో అన్నలు సున్నీధర్, ప్రేమ్‌కుమార్, వదిన దీపికతోపాటు అద్దెకు ఉండే నవీన్‌తో విభేదాలున్నాయని భార్య ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన దయానందనగర్ రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ సారంగపూర్ ప్రాంతానికి చెందిన హన్మంతు(38) మంగళవారం దయానంద్‌నగర్ రైల్వేస్టేషన్ వద్ద రైలు రాకను గమనించకుండా రైలు పట్టాలు దాటి ప్లాట్‌ఫాం ఎక్కుతున్నాడు. ప్రమాదశాత్తు రైలు ఢీకొని బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.


మృతి చెందిన హన్మంతు

అనారోగ్యంతో ప్రయాణికుడు..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వైద్యపరీక్షల కోసం ఓ వ్యక్తి నగరానికి వచ్చి, తిరుగు ప్రయాణంలో రైల్వేస్టేషన్ మరణించాడు. సికింద్రాబాద్ హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్ బిహార్‌కు చెందిన డేబాషిష్(32) అనారోగ్యంతో ఉండడంతో ఈనెల 3న బిహార్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాడు. తిరుగు ప్రయాణంలో సోమవారం తిరిగి బిహార్ వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. అనారోగ్యంతో ఉన్న డేబాషిష్ స్టేషన్ వెయింటింగ్ హాల్‌లోనే తుదిశ్వాస విడిచాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.


ప్రయాణికుడి మృతదేహం

అవిశ్వాసంలో రోజుకో మలుపు

- రెండుగా చీలిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు
- క్యాంపుల పేరుతో జల్సాలు.. కార్పొరేటర్లపై ఫైర్ అవుతున్న జనాలు
- కాసుల కోసం జంప్ జిలానీ కార్పొరేటర్ల బేరాలు

జవహర్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాస బలపరీక్షకు సమయం దగ్గర పడుతుండడంతో వేగంగా రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. క్యాంపులోకి వెళ్లిన కార్పొరేటర్లు కాసుల కోసం బేరసారాలు ఆడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ కార్పొరేటర్లు రెండుగా చీలడంతో రాజకీయం రంజుగా మారింది. మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ కార్పొరేషన్ మేయర్‌పై ఈనెల 19న అవిశ్వాస బలపరీక్షకు ముహూర్తం ఫిక్స్ అయింది. అవిశ్వాస ప్రక్రియకు న్యాయస్థానం స్టే వస్తుందన్న ఆశలు సన్నగిల్లడంతో మేయర్ వర్గీయులు సందిగ్ధంలో పడ్డారు.


జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

గోవాలో మేయర్ వర్గీయులు?

తనకు అనుకూలంగా ఉన్న కార్పొరేటర్‌లతో మేయర్ వర్గం గోవాలో క్యాంపునకు తరలారంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. దానికి అనుగుణంగానే పబ్బుల్లో, బార్‌లలో జల్సాలు చేస్తున్న కార్పొరేటర్ల ఫొటోలు సామాజికమాధ్యమంలో కనిపించడంతో జవహర్‌నగర్ వాసులతో పాటు పలువురు రాజకీయ విశ్లేషకులు వారిపై దుమ్మెత్తిపోస్తున్నారు. మరోవైపు అవిశ్వాస పరీక్షకు తెరలేపిన 18మంది కార్పొరేటర్లు గతనెల 21న క్యాంపు పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో జల్సాలు చేస్తుండడంపై కూడా స్థానికులు మండిపడుతున్నారు. తెలుగుయువత జిల్లా నాయకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ మేయర్, డిప్యూటీమేయర్ వర్గాలుగా విడిపోయి కార్పొరేటర్లు జవహర్‌నగర్ వాసులు సమస్యలను గాలికి వదిలేసారని బహటంగానే విమర్శలు గుప్పించారు.

జంప్ జిలానీలతో తలలు పట్టుకుంటున్న ఇరువర్గాలు

తమకు 18మంది ఉన్నారని ధీమాగా చెబుతున్న డిప్యూటీమేయర్ వర్గంలోనూ ఒక్కరు చేజారినా ఇన్ని రోజుల పడిన కష్టం వృథా అవుతుంది. అందుకే క్యాంపులో ఉన్న ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. మరోవైపు మేయర్ వర్గానికి చెందిన కార్పొరేటర్ గండి రాంచందర్‌ను కిడ్నాప్ చేశారంటూ ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. కానీ, చివరి క్షణంలో సమ్మతి, అసమ్మతి వర్గాలకు దూరంగా ఉన్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇదే సరైన అవకాశం అంటూ కార్పొరేటర్లు గోడ దూకేందుకు పెద్దమొత్తంలో ఆశిస్తున్నారు. ఒకవర్గం నుంచి మరోవర్గానికి రావాలంటే పెద్ద మొత్తంలో ఆశలు చూపిస్తుండటంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

గెలుపు తమదే అంటున్న ఇరువర్గాలు...

అవిశ్వాసం వీగిపోతుందని తమకు వచ్చిన భయమేమీ లేదని మేయర్ కావ్య ధీమాగా ఉన్నారు. మరోవైపు బలపరీక్షకు సరిపడా కార్పొరేటర్లు తమ వద్ద ఉన్నారని, కచ్చితంగా అవిశ్వాసం నెగ్గి తీరుతామని డిప్యూటీ మేయర్ వర్గీయులు ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక్క కార్పొరేటర్ నీహారికగౌడ్ ప్రస్తుతానికి మౌనంగా ఉన్నారు. పరిస్థితులను బట్టి చక్రం తిప్పే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఏదిఏమైన అవిశ్వాసం నెగ్గుతుందా లేక వీగుతుందా అనేది తేలాలంటే 19వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

8, 9న జాతీయ మేధో వైకల్యం ఉన్న వ్యక్తుల వృత్తి నైపుణ్యాల ప్రదర్శన

బోయినపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8, 9 తేదీలలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబిలిటీస్(ఎన్ఐఈపీఐడీ) ప్రాంగణంలో ఎన్ఐఈపీఐడీ 29వ జాతీయ ప్రత్యేక ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహిస్తోందని సంస్థ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ స్పెషల్ ఎంప్లాయిస్ మీట్ మేధోపరమైన వైకల్యం ఉన్న వ్యక్తుల వృత్తి నైపుణ్యాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనను రెండురోజులుపాటు సికింద్రాబాద్ బోయినపల్లిలోని మనోవికాస్‌నగర్‌లో గల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబిలిటీస్ ఎన్ఐఎంహెచ్ సంస్థలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉచిత ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటుచేస్తున్నారని, జాతీయస్థాయిలో సమూహ కార్యకలాపాలు, స్వీయ న్యాయవాద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.

తిరుమలగిరిలో హాష్ ఆయిల్ పట్టివేత

- ముగ్గురి అరెస్టు

తిరుమలగిరి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఒడిశాలో గంజాయి సాగు చేసి దాని నుంచి హాష్ ఆయిల్ తయారు చేసి నగరంలో విక్రయించడానికి యత్నించిన ముగ్గురిని తిరుమలగిరి పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా బోడ్‌పోడ్ చిత్రకొండ గ్రామానికి చెందిన బాలరాజు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు తన వ్యవసాయ భూమిలో గంజాయి సాగు చేశాడు. దాని నుంచి హాష్ ఆయిల్ తయారు చేసి ఇంట్లో నిల్వ చేశాడు. దానిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు స్నేహితులైన సుఖ్‌దేవ్, రాంబాబులను నియమించుకున్నాడు. కిలో బరువుతో హాష్ ఆయిల్ ప్యాకెట్లను తయారు చేయించాడు. ముగ్గురూ కలిసి బైక్‌పై హైదరాబాద్‌కు బయలుదేరారు. భద్రాచలం, ఖమ్మం, సూర్యాపేట మీదుగా నగర శివారుకు చేరుకున్నారు. అల్వాల్ నుంచి తిరుమలగిరి ఓఆర్ఆర్ వైపు వస్తూ పెట్రోలింగ్ చేస్తున్న తిరుమలగిరి పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి మూడు కిలోల హాష్ ఆయిల్, బైక్, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.


పోలీసుల అదుపులో ఉన్న నిందితులు


అక్రమకట్టడాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

ఉప్పరబస్తీలో అక్రమకట్టడం కూల్చివేత

బౌద్ధనగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ ఉప్పరబస్తీలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా కడుతున్న భారీ అక్రమ కట్టడాన్ని మంగళవారం జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. ఉప్పరబస్తీలో నగేశ్ అనేవ్యక్తి భవన నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ నుంచి రెండు అంతస్తులకు అనుమతులు తీసుకుని ఐదు అంతస్తులు నిర్మించాడు. దీంతో సమాచారంఅందుకున్న జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రజిత నేతృత్వంలో సెక్షన్ ఆఫీసర్ సరిత, సిబ్బందితో కలిసి భవన అక్రమకట్టడాన్ని కూల్చివేశారు. అక్రమకట్టడాలపై ఉపేక్షించేది లేదని ఏసీపీ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో చైన్‌మెన్‌లు ఆంజనేయులు, నాగయ్య, చందూ తదితరులు పాల్గొన్నారు.

నాలాపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్‌పేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డివిజన్‌లోని గాయత్రినగర్‌లో 1.5 కోట్ల రూపాయ లతో నాలా రీ మోడలింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అక్రమ నిర్మాణాల కా రణంగా పనులు ముందుకు సాగడం లేద ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చా రు. సానుకూలంగా స్పందించిన ఆయన నాలాపై అక్రమ నిర్మాణాలు తొలగించేందు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, అధికారు లు డీసీ జగన్, వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్, ఈఈ ఇందిర, డీఈ మోహన్ డీజీఎం వంశీ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

ఓపెన్ జిమ్ ప్రారంభం

సనత్‌నగర్: సనత్‌నగర్ బీకేగూడలోని సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆవరణలో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం ప్రారంభించారు. కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, మాణిక్‌రావుపాటిల్ పాల్గొన్నారు.

11న సామూహిక ఉపనయనాలు

చిలకలగూడ, ఫిభ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): శ్రీసీతారామ గాయత్రి సేవాసంస్థ, మల్కాజగిరి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 11వతేదీ ఉదయం సామూహిక ఉపనయనాలు నిర్వహించడానికి అన్నిఏర్పాట్లు చేసినట్లు కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మల్కాజగిరి, ఆనంద్‌బాగ్ కనకరాజు తోటలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వివరాలకు 9849338214లో సంప్రదించాలన్నారు.

మహిళల కోసం నూతన చట్టాలు రూపొందించాలి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు నూతన చట్టాలు రూపొందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం హైదరాబాద్ జిల్లా కన్వెన్షన్ నిర్వహించారు. నాగరాజు మాట్లాడుతూ నేషనల్ క్రైం బ్యూరో రికార్డుల ప్రకారం దేశంలో ప్రతి గంటకు ఒక మహిళ, విద్యార్థినిపై దాడు లు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ట్రాఫిక్‌జామ్ నియంత్రణకు కృషి

తిరుమలగిరి ఫిబ్రవరీ 06 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ జామ్ నియంత్రణకు కృషి చేస్తున్నామని తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు వెల్లడించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. నో ఎంట్రీ సమయంలో భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. రాత్రి 11 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 7 గంటల వరకు ప్రవేశం ఉంటుందని భారీ వాహనాదారులకు సూచించారు. భారీ వాహనాలు నగరంలో రవాణా చేస్తుంటే ఇతర వాహనాదారులకు ఇబ్బంది తలెత్తుతుందని సూచించారు. ఉదయం పూట సుమారు 9 గంటల నుంచి 11 గంటల వరకు ఆఫీసు సమయం నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా ట్రాఫిక్ ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో భారీ వాహనాలను అనుమతిస్తే ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉంటుందన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిరుమలగిరి చౌరస్తా, లోత్‌కుంట చౌరస్తా, అల్వాల్ చౌరస్తా, బొల్లారం చెక్‌పోస్ట్ వద్ద అధికంగా ట్రాఫిక్ ఉంటుందని తెలిపారు. ఈ ట్రాఫిక్ నియంత్రించడానికి మూడు మొబైల్ వ్యాన్స్‌లో ఇద్దరు ఎస్సైలు ఎప్పటికప్పుడు తిరుగుతూ ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు 105 భారీ వాహనాల మీద చలాన్స్ వేశామని తెలిపారు.


తిరులగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు

14న ముత్యాలమ్మ ఆలయ ప్రారంభం

బోయినపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14న బోయినపల్లి బాపూజీనగర్‌లోని ముత్యాలమ్మ ఆలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ చేస్తామని ప్రముఖ వేదపండితుడు, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ శ్రీ వేణు మాధవ శర్మ తెలిపారు. ఆలయ చైర్మన్ జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ.. నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుమాధవ శర్మ, ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్, అధ్యక్షులు దుర్గయ్య మంగళవారం ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా ఈ నెల 12 నుంచి 14 వరకు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, ఉత్సవాలు నిర్వహిస్తారని చెప్పారు. ఆలయ ప్రారంభోత్సవానికి దాతలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా బాపూజీనగర్ పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు రూ.25 వేల చెక్కును జంపన్న ప్రతాప్, దుర్గయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శంకర్, లక్ష్మణ్ కుమార్, కొమురయ్య, నర్సింహ, రామారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


ముత్యాలమ్మ ఆలయానికి విరాళాలు అందజేస్తున్న పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులతో జంపన్న ప్రతాప్

BEFORE THE HON'BLE FAMILY COURT TIRUPUR

I.A.No : 1/2023, O.P No : 303/2021

Mrs.Ritu Agarwal, D/o Madho Prasad Modi, Flat No.j21, Jade "A" Prime Enclave Vista, Avinashi Road, Gandhi Nagar, Tirupur - 641 603.

...Petitioner / Petitioner

/Vs/

Mr.Ashish Agarwal, Son of Kailash Prasad Agarwal, No.207, SHM Towers, near Mansarowar Heights, RTC Colony, Thirumal gherry, Secunderabad, - 500015

...Respondent/Respondent

NOTICE

Please take notice that the above case stands posted on 29.02.2024 for your appearance before the Hon'ble Family court, Tirupur. You are hereby requested to appear before the Hon'ble Family court on 29.02.2024 at 10.30 A.M. Failing which orders will be passed on merits.

/ By order /

S. RAMAMURTHY, B.Com., B.L., Advocate

18, Police Line 1st Street, Tirupur-641601.